సంపుటి:11
సంచిక : 5
ఆగస్టు:2011

# రచన ఇంటింటిపత్రిక

225

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ :(ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి కథలు - 'విహారి' 68

## కథలు

ఆ వేళ - ఆ రాత్రి
- కాశీభొట్ల సత్యనారాయణ 23

కథాపీఠం కథ : సీ.జీ.వి.
- జి.కె. అనంత సురేష్ 36

అప్పికట్లవారి వీధి (పెద్దకథ)
- 'బాలి' 45

కథాపీఠం కథ : బిందువృత్తం
- కె.వి.ఎస్. ప్రసాదు 53

అనగనగా ఒక మంచికథ : మౌనసుందరి
- ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 58

అనగనగా ఒక మంచికథ : కల - నిజమయింది
- ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 72

బుర్జ్ ఖలీఫా
- గిడుగు రాజేశ్వరరావు 87

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 225
నిర్వహణ:సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 30

అమృతవర్షిణి
- డా॥ కె.వి.రమణ 77

## సీరియల్ రచనలు

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 6

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.......
- వాసిరెడ్డి నారాయణరావు 29

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

**వచ్చే సంచికలో కథకులు.....**

ఎలక్ట్రాన్, అత్తలూరి నరసింహారావు, శారద తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

***'కథ'*** అన్న పదానికి ఇప్పుడు లభ్యమవుతున్న నిఘంటువులలో ఇవ్వబడిన అర్థాలు : స్త్రీ, ఇంచుక సత్యమైన కల్పిత ప్రబంధము (కాదంబరాద్యి), వృత్తాంతం, చరిత్ర, వార్త మొ॥

వావిళ్ల వారి 'శబ్దార్థచంద్రిక' (అను) ఆంధ్రనిఘంటువు (1913 – మహంకాళి సుబ్బరాయునిచే రచింపబడినది) ప్రకారం 'కథ' అనగా *'కొంచెము నిజము గల్గి కల్పితమైన వృత్తాంతము'.* ఆంగ్లంలో అన్నిరకాల కల్పిత రచనలకూ 'స్టోరి' అన్న పదం మాత్రమే లభ్యం. అలాగే హిందీలో 'కహాని' అని వ్యవహరింపబడుతోంది. కథాప్రక్రియ ఆంగ్లం నుంచి వచ్చిన కారణంగా తెలుగులో కూడా 'కథ' అన్న మాట ప్రాచుర్యం పొంది ఉండాలి.

బహుశః ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని కాబోలు శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు ఆలనాడు 'కథ'కి 'కథానిక' అన్న అచ్చ తెలుగు పేరు పెట్టారు. అది అందరి మన్ననలనూ పొంది ఈనాటికీ అక్కడక్కడా వాడబడుతున్నా 'కథ' అన్నదే ఎక్కువగా వాడుకలో ఉన్నది. దీనికి ముఖ్య కారణం 'కథానిక' అన్న పదం నిఘంటువులలో చోటుచేసుకోకపోవడమేన్నది సత్యదూరం కాదేమో! ఈ విషయమై విజ్ఞులైన భాషాభిమానులు తీవ్రంగా ఆలోచించి 'కథానిక' అన్న పదానికి సరైన గుర్తింపు వచ్చేలా చూడాలి!




శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు సాహిత్య వ్యాసకర్తగా; పాటల, నాటక రచయితగా; కవిగా, విమర్శకులుగా లబ్ధప్రతిష్టులు. ఆయన మంచి కథకులు అన్న సత్యం ఏ కారణంగానో మబ్బుల చాటున ఉండిపోయింది. ఆ కారణంగానే కాబోలు ఆయన కథలు సాహిత్య అకాడెమీ తదితర సంస్థలు ప్రచురించిన బృహత్ సంకలనాలలో చోటుచేసుకోలేక పోయేయి. ఆ సంకలనాలలోని కథకులకు ఏ మాత్రమూ తీసిపోని కథానికలు రాసిన వారు శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు. 2006లో వెలువడిన వీరి కథాసంకలనం అందుకు నిలువెత్తు సాక్ష్యం!

అందుకే వారి రెండు కథలను ఈ సంచికలో పునఃప్రచురించడం జరిగింది. అందులో ఒకటి కథకుని కథాకథన చాతురికి ప్రతీక కాగా మరొకటి తెలుగు సాహితీవేత్తలందరి సౌహార్ద్రతను తెలుపుదు చేస్తుంది.

**225**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# పిల్లకోతి కిచకిచలు



అరె! మీరా!
మీరా కాదు స్వామీ- సక్కుబాయిని-




రంగారావుగారూ- ఇప్పుడేం తొందర్లేదు- పాటయింతర్వాత చెబుదురుగాని లెండి రికార్డునెంబరు- ఆ ఏమందోయ్-







'ఆరోగ్యమే మహాభాగ్యంరా నాయనా!' అంటూ బామ్మలు, నానమ్మలు పిల్లలకి కషాయం తాగించేవారు పూర్వం. ఆ ఘాటు భరించి తాగేందుకు లంచంగా బెల్లం ముక్క పెట్టేవారు. దాని కోసం కషాయాన్ని కళ్ళు మూసుకుని తాగేవారు పిల్లలు. మానసిక ఆరోగ్యాన్నందించే గొప్ప కథలు ప్రచురిస్తూనే కలకండ లాంటి ఫీచర్స్‌నీ, కార్టూన్స్‌నీ దట్టించేవారు 'జ్యోతి' సంచికలలో. కార్టూన్‌లంటే ఈనాటికీ అభిమానులకు తరచూ గుర్తొచ్చి, సందర్భం వచ్చినప్పుడల్లా వాడుకునే మూడింటి గురించి తల్చుకోక తప్పదు. ఇందులో రెండు ఫ్లాప్ అయిన క్లాసిక్ 'కృష్ణసంచిక' లోనివి. ఆ విషయం మరోసారి!

ఇక్కడిచ్చిన నాలుగో కార్టూన్ వివికెగారి మొదటి కార్టూన్‌కి ఎక్స్‌టెన్షన్. ఇదంత ప్రాచుర్యం పొందలేదుగానీ రెండూ ఒకేసారి చూస్తే ఆ సరదానే వేరుకదా!

(మరికొన్ని కిచకిచలు వచ్చే సంచికలో)

# ఆ వేళ - ఆ రాత్రి

శ్రీరాముడు శివధనుస్సును విరిచి సీతాకల్యాణానికి సిద్ధంగా ఉన్నాడని వార్త వచ్చింది.

దశరథుని సంతోషానికి అవధుల్లేవు. ఆ రాత్రికి ఎలా గడిపేడో తెలియదు. చక్రవర్తి వందిమాగధులకంటె ముందే లేచేడు. చక్రవర్తి లేచేడు – తనూ లేవకపోతే బాగుండదనేమో, సూర్యుడూ లేచేడు.

తన వంశంలో పుట్టినవాడు – తన మనుమని వరుసవాడూ అందుకని తన అస్తమయంలోపునే తానూ కల్యాణమూర్తిని చూడాలని – దశరథునితోబాటు తనూ ప్రయాణమయ్యేడు. కుల పురోహితులు, గురువులు, మంత్రులు, రాణివాసమూ, కోశాగారం – ఇలా సపరివారంగా సిద్ధమయ్యేడు చక్రవర్తి. ఎవరెవరి వాహనాలెక్కడుండాలో నిర్ణయిస్తున్నాడు చక్రవర్తి. అగ్రభాగంలో –

వశిష్ఠ వామదేవ జాబాలి కాశ్యప మార్కండేయ కాత్యాయనాది మహర్షుల రథాలుండాలి.

తరువాత నా రథం అన్నాడు.

సరే – మిథిల చేరేరు.

జనకుడు స్వాగత సత్కారాలతో ఎదురు వచ్చేడు. రాజుకు, రాణివాసానికి, మంత్రులకూ, పరివారానికీ విడుదులేర్పాటయ్యేయి.

పురోహిత ఋషి మండలానికీ విడిది వేర్పాటు చేసేరు. ఋషులు, మహర్షులు, బ్రహ్మర్షులూ అందరూ ఒకచోటకు చేరేరు. పలుకరింపులు కొనసాగుతున్నాయి. ఆనందాన్ని అనుభవిస్తున్నారు. కొందరు ఒలుకబోసుకుంటున్నారు. కొందరు చిలుకరిస్తున్నారు. గురువుల కుర్రదనాన్ని చూసే అవకాశం ఈనాడు శిష్యులవంతైంది. చూపుడు వ్రేలిని అడ్డం పెట్టుకొని నవ్వద్దని వారించుకొంటున్నారు.

ప్రాంగణమంతా నవ్వుల తెల్లదనం....చల్లదనమూను.

వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణంలో ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ

*తత స్సర్వే మునిగణాః పరస్పర సమాగమే*
*హర్షేణ మహాతాయుక్తాః తా న్నిశానవసన్ సుఖమ్*

బ్రహ్మర్షులు సమాగమాన్ని దర్శించడానికి వచ్చిన ప్రాంతీయ జానపద మునిగణాలు. వారి శిష్యగణాలు. శిష్యతుల్యులైన వారి రాక తమకు రాకగా ఆనందించే మహర్షులూ, బ్రహ్మర్షులూ.

అందరిలో వెన్నెల అలముకొన్న ఒకానొక ఆనందానుభవం.

ఆ ఆనందంతోనే ఆ రాత్రంతా సుఖంగా గడిపేరు – అన్నారు.

*గతాభగవతీరాత్రిః* – అని తాననడానికైనా

రాత్రిరేవం వ్యరంసీత్ అని ఎవరిచేతనో అనిపించడానికైనా రామచంద్రునికి ఎన్నెన్ని అనుభవాలు.

ఆ సొగసుగాని మనస్సు అందరినీ పలుకరిస్తూనే వుంది.

సర్వవ్యాపకమైన తన నేత్రేంద్రియాన్ని మధ్యమావతీ వక్షోజ సంరక్షణకు బోటుగా పంపేడు. శ్రవణేంద్రియాన్ని బ్రహ్మర్షి మండల మహాద్భుత వచోవిలాస గ్రహణాభిలాషతో ఋషి మండల మధ్యలో కూర్చోబెట్టేడు.

అయోధ్య నుండి వచ్చిన –

వశిష్ఠ వామదేవ జాబాలి కాశ్యప మార్కండేయ కాత్యాయ నాదులతోబాటు మిథిలలోనే ఉన్న విశ్వామిత్ర శతానందులూ కలిసేరు. సెలయేర్లు మహానదిగా మారుతున్న వైనంగా శిష్య ప్రవాహాలు లీనమవుతున్నాయి. ఎక్కడెక్కడినుండో వచ్చి కలిసేరు. తమ గురువుల ఆశ్రమాలు, తమతోటి విద్యార్థుల సాంగత్యాలూ తప్ప తమకూ ప్రతిబింబాలున్నాయని యెరుగరు. ఇప్పుడు కలిసి విడలేకపోతున్నారు. ఎప్పటినుండో కలసి బ్రతుకుతూన్నట్లు పిలుపుల్లో వరుసలు పుట్టుకొస్తున్నాయి. రాగం – తానం – పల్లవుల మీద గాంధర్వుల చర్చలా వేదస్వరాల ఉచ్చారణ విధిలో బోధనలూ ప్రారంభమవుతున్నాయి. ముందుతరం వెనుక తరాన్ని అదుపుచేసే అధికారాన్నీ పొందుతోంది. కంటిసైగలతోనే సవరణలు జరుగుతున్నాయి. అదొక వైదిక మహాగంగ. సంగమం అంటే అదే.

ఇటువంటి పెద్దలు ఏం చెప్పుకొంటూ ఆ రాత్రంతా సుఖంగా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కాశీభొట్ల సత్యనారాయణ

# ఏ.జీ.వి

## కథాపీఠం

> తప్పుకి నిర్వచనం లేదు. అందువల్ల ప్రవచనమే దానికి మందు!
>
> – వసుంధర

పక్కింటి గోడగడియారం గంటల్ని ఆందోళనగా లెక్కపెడుతున్నాడు చంద్రశేఖర్.

పదకొండా, పన్నెండా?

తనకి పట్టీ పట్టని నిద్రతో సతమవుతున్నాడు. తను ఆఫీస్‌లో పనంతా సక్రమంగా చేశాడా అని మరోసారి ప్రశ్నించుకున్నాడు.

డాక్టర్ ఖోస్లా ఆ రోజు సాయంత్రం తను ఇంటికి బయల్దేరే ముందు అడిగిన టిష్యూ స్లైడ్ ఇచ్చాడా, మరిచాడా అని గుర్తుకు తెచ్చుకోసాగాడు. మధ్య మధ్యలో కడుపు తడిమి చూసుకొన్నాడు. నెప్పిగా వుందేమోనని భ్రమ పడ్డాడు.

కళ్ళు తెరచి పైనున్న నక్షత్రాలను చూశాడు. చంద్రుడి కోసం వెతికాడు. మరుసటి రోజు అమావాస్య అవటం మూలాన కనీ కనిపించని తునకంత వున్నాడు చందమామ.

తను ఓవర్ రియాక్ట్ అవుతున్నాడా?

ల్యాబ్‌లో పేలిన సిలిండర్లోని వైరస్ తనని అప్పుడే అంటిందా, లేదా?

ఎందుకైనా మంచిదని తన భార్యాపిల్లలకి దూరంగా పడుకోవాలని, ఉక్కగా వుందన్న నెపంతో మిద్దెక్కి పడుకున్నాడు.

అయినా, ఇంకో నెలలోగా దేశం మొత్తం ఆ వైరస్ వ్యాపించక మానుతుందా?

తన కణతల్ని నొక్కి చూసుకొన్నాడు. నెప్పేమీ లేదు కదా అని తనకి తనే సర్దిచెప్పుకున్నాడు.

ఇంతలోనే ఫోన్ మ్రోగింది తనింట్లో.

ఐదుసార్లు బిగ్గరగా మ్రోగిన తర్వాత ఫోనెత్తింది ప్రమీల. ఫోన్ పెట్టేసిన చప్పుడు వినిపించిన తర్వాత కొన్ని క్షణాలకు మెట్లపైన ప్రమీల వడివడి అడుగుల శబ్ధం విని తలెత్తి చూశాడు చంద్రశేఖర్.

'ఏమండీ, మా వదిన ఫోన్ చేసింది. అన్నయ్యకు విపరీతమైన కడుపు నెప్పి వచ్చి అశ్వినీ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారట. అక్కణ్ణుంచే ఫోన్ చేసింది వదిన. ఏమయ్యిందో ఏమో' – ఆదుర్దాగా చెప్పింది ప్రమీల.

'అలాగా, మనం వెంటనే పోదాంరా – అపెండిసైటిస్ అయ్యుండొచ్చు' అంటూ లేచాడు చంద్రశేఖర్.

మేడ దిగి, పడుకొన్న తన కొడుకుని నిద్ర లేపి చెప్పాడు, 'తరుణ్! కొంచెం లేస్తావా, గణేశ్ అంకుల్‌కి బాగా లేదట. నేనూ, అమ్మా హాస్పిటల్‌కి వెళ్తున్నాం. నువ్వు తలుపేసుకోవాలి'

బట్టలు మార్చుకొని లివింగ్ రూమ్‌లోకి వచ్చిన చంద్రశేఖర్, తరుణ్‌ని మందలించాడు –

'ఇదేంట్రా, ఈ టైమ్‌లో టీవీ!'

భయం నిండిన కంఠంతో తరుణ్ అన్నాడు –

'నాన్నా, అటు చూడు టీవీలో న్యూస్ ఫ్లాష్, మీ రిసెర్చ్ సెంటర్లో ఎక్స్‌ప్లోషన్ జరిగిందట'

చంద్రశేఖర్ షాక్ నుంచి తేరుకొనేలోపే ఆ గదిలోకి పరుగున వచ్చిన ప్రమీల అంది –

'మీ వాళ్ళెవ్వరైనా వుండుంటారా లోపల? ఎంతపని జరిగిపోయింది!'

ఇంకేమయినా వివరాలు చెప్తారేమోనని కొన్ని నిముషాలు వేచి చూసి, సెంటర్ పేలిందన్న విషయం తప్ప ఇంకేం వార్తా మీడియాకి ఇంకా చేరలేదనుకొని, హాస్పిటల్ కి బయల్దేరారు చంద్రశేఖర్, ప్రమీల.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

జి.కె.అనంత సురేష్




# బిందువృత్తం

*నేటి చదువులు– చేసుకున్నంతవారికి చేసుకున్నంత మహాదేవ!* – వసుంధర

కె.వి.ఎస్. ప్రసాదు

**దూ**రంగా సంగీతం, బాగా అలవాటైన సంగీతం.

దగ్గరగా, బిగ్గరగా, జీవితంలో భాగమైన సంగీతం.

నా మొబైల్ మోగుతోంది.

మొబైల్ సంగీతం ఆగిపోయింది.

ఇంత రాత్రప్పుడు ఎవరు ఫోను చేసారబ్బా!

లైటు వేసి కళ్లద్దాలు పెట్టుకొనే లోపల మళ్లీ మొబైల్.

"ఇంత రాత్రప్పుడు సూర్యం నుంచీ ఫోనా' అనుకొంటూ, "హలో! సూర్యం! చెప్పు!" అన్నాను.

"మన రమేష్ భార్య, రాధ చనిపోయింది"

"అరెరె! ఎప్పుడు? ఎలాగ? ఏమైంది"

"నిన్న రాత్రి ఏడు గంటలప్పుడు. గుండె నొప్పి అంటే హాస్పటల్‌కి తీసుకెళ్లాం. ఐ.సి.యు.లో ఉంచేరు. అరగంట క్రితం చనిపోయింది"

నాకేం మాట్లాడాలో తెలియలేదు.

"హలో! హలో!!" పిలుపుతో మళ్లీ ఈ లోకంలోకి వచ్చాను.

"రమేష్ జాగ్రత్తా! ఉదయం ఏడు గంటల ఫ్లయిట్‌కి వచ్చేస్తాను"

"అలా కాదు. ఇప్పుడు మద్రాసులోనే ఉన్నావుకదా?"

"అవును"

"రమేష్ కొడుకు మిత్ర, ఐ.ఐ.టి.లో బి.టెక్. చేస్తున్నాడు. నిన్న రాత్రి ఎనిమిదికి, రాధకి సీరియస్‌గా ఉందని చెప్పాం. ఆ తరువాత విషయం చెబుదామంటే, ఎన్నిసార్లు చేసినా 'సెల్ స్విచాఫ్' అనివస్తోంది. బయలుదేరేడో లేదో తెలియదు. రమేష్ వాడి గురించి గాభరా పడుతున్నాడు"

"రమేష్ దగ్గరే ఉన్నావా! వాడికి ఫోనివ్వు"

"రమేష్! ధైర్యంగా ఉండు"

అట్నుంచి జవాబులేదు. ఏడుస్తున్నాడు.

"ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలి, నువ్వు పేనిక్ అవకు. మిత్ర సంగతి నేను చూసుకుంటాను"

"నేను సూర్యాన్ని. వాడు మాట్లాడే పరిస్థితిలో లేడు"

"సరే. వాడు జాగ్రత్త. నేను హాస్టల్‌కి వెళ్లి మిత్ర సంగతి కనుక్కుంటాను. డబ్బులు అవసరం అయితే మా ఇంట్లో తీసుకో. నేను వీలైనంత తొందరగా వచ్చేస్తాను"

కట్ చేసి, ఇంటికి ఫోను చేసాను. మా అమ్మాయి ఫోనెత్తి, 'అమ్మా, అన్నయ్యా రమేష్ అంకులు ఇంటికెళ్లా'రని చెప్పింది.

టైమ్ చూసాను. నాలుగున్నర అయింది. రిసెప్షన్‌కి ఫోను చేసి, కాల్‌టేక్సీని పిలిపించమని, గబాగబా తయారై క్రిందకి వచ్చేసరికి, కాల్‌టేక్సీ రడీగా ఉంది. రూమ్ చెక్ అవుట్ చేసి, లగేజీ పెట్టించాక, వెనక సీట్లో కూర్చుని ఐ.ఐ.టి.కి పొమ్మని చెప్పాను.

ఎండాకాలం తెల్లవారుజాము గాలి మొహానికి చల్లగా తగులుతుంటే జ్ఞాపకాల దొంతరల్లోకి వెళ్లిపోయాను.

❖ ❖ ❖

నేనూ, రమేష్, సూర్యం చిన్నప్పట్నుంచీ – ఇంటర్మీడియట్ వరకూ ఒకే క్లాసు. మంచి స్నేహితులం.

ఇంటర్ తరువాత మా నాన్నగారు చనిపోడంతో ఇంటి బాధ్యతలు, బట్టల వ్యాపారం చూసుకోవలసివచ్చి చదువు మానేసాను. వ్యాపారంలో బాగా కలిసొచ్చింది.

రమేష్‌కి టెన్త్ మార్కులు ఆధారంగా పిఅండ్‌టిలో ఉద్యోగం దొరికింది. సూర్యం బియ్యీడి చేసి టీచరు అయ్యాడు.

రమేష్, వాళ్ల ఆఫీసులో పనిచేస్తున్న రాధని పెళ్లిచేసుకున్నాడు.

సూర్యానికి వాళ్ల తాతల ఆస్తి బాగానే ఉంది.

ముగ్గురం విజయనగరంలోనే సెటిల్ అయ్యాం. రమేష్ ఇల్లు మా యింటి ప్రక్కనే. సూర్యానిది మూడు వీధుల తరువాత. మూడు కుటుంబాల వాళ్లం కలిసిమెలసి ఉండేవాళ్లం.

ఒకరోజు మా మేడ మీద మా మూడు జంటలూ కూర్చున్నప్పుడు, రమేష్ అన్నమాటలు ఈ రోజుకీ నాకు బాగా గుర్తు.

"మన ముగ్గురి పిల్లలూ మూడో తరగతికి వచ్చారు. వాళ్లు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి
# శతజయంతి (1911-2011) ముగింపు సందర్భంగా.......

## జీవితం - సాహిత్యం



ఆధునికాంధ్ర సాహిత్య వ్యాపనానికి విశేష కృషి చేసిన ప్రముఖులలో శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ఒకరు.

1919లో తెనాలిలో శ్రీ తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రిగారి 'సభాపతి'త్వంలో 'సాహితీ సమితి' ఏర్పడి – తొలితరం ప్రముఖ రచయితలు మొక్కపాటి నరసింహ శాస్త్రి, నోరి నరసింహశాస్త్రి, శ్రీనివాస శిరోమణి, చింతా దీక్షితులు, మునిమాణిక్యం నరసింహారావు, కృష్ణశాస్త్రి ప్రభృతులు సభ్యులుగా, సమర్థకులుగా, ఉజ్జ్వలంగా ముందుకు నడిచింది. 'సఖి' అనే పత్రికను కూడా వారు నిర్వహించారు.

1930 దశకం నాటికి నవ్యసాహిత్యోద్యమం మరింత బలపడి 'నవ్యసాహిత్య పరిషత్తు', నాటి యువ రచయితల ఉత్సాహ ప్రోద్బలాలతో ముందుకు నడిచింది. ఇందులో చాలామంది నాటి కవి, కథకులు సభ్యులయ్యారు. 'ప్రతిభ' అనే పత్రిక కూడా వారు వెలువరించారు. ఈ రెండవతరం ఆధునిక రచయితలలో ప్రముఖులు శ్రీ హనుమచ్ఛాస్త్రి.

1930లో రచనా వ్యాసంగానికి దీక్షగా ఉపక్రమించిన శాస్త్రిగారు తొలిరోజుల్లో సాహిత్య వ్యాసాలు, కథానికలు, రేడియో నాటకాలు, పాటలు వ్రాస్తూ వచ్చారు. పద్యఖండికలు అప్పట్లో తక్కువగానే వ్రాశారు.

విమర్శకునిగా శాస్త్రిగారు 1930–1945 మధ్యకాలంలో నవ్యసాహిత్య ధోరణుల మీద సంప్రదాయజ్ఞులు చేసే ఆక్షేపణలను ఖండిస్తూ వ్యాసాలు వ్రాశారు. వ్యావహారిక భాషా సాహిత్యాల ప్రచారావశ్యకతను సమర్థిస్తూ వ్యాసాలు వ్రాశారు. ప్రసంగాలు చేశారు. అభ్యుదయ ప్రేరకమైన కథానికలు వ్రాశారు.

అదే సమయంలో భాస, భవభూతి కవుల నాటక రచనా వైశిష్ట్యం గురించి విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాశారు.

కళాహృదయులు శ్రీ ఆచంట జానకిరాం ప్రోద్బలంతో మద్రాసు రేడియో కేంద్రం ద్వారా ప్రసారం కోసం భాసమహాకవి ఏకాంక రూపకాలను అనువదించడమేకాక, విభిన్న ఇతివృత్తాలతో సాంఘిక, చారిత్రక నాటికలను కూడా రచించారు.

యౌవన కాలంలో శాస్త్రిగారిపై సంస్కరణోద్యమాల ప్రభావం, బ్రహ్మసమాజ ప్రభావం బలంగా ఉండేవి. ఆ ప్రభావాలు ఆయా రచనల్లో ప్రతిఫలించాయి.

1949లో తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామంలోని శ్రీభీమేశ్వరాలయం దర్శించి వచ్చాక – పౌరాణిక, చారిత్రక, శిల్ప విశేషాల క్లుప్త నేపథ్యంలో మూడు దృశ్యాల ఖండకావ్యంగా 'దక్షారామం' పద్యకావ్యం వ్రాశారు. పద్యరచనా దక్షునిగా ఆ కావ్యం ఆయనకు మంచి పేరు తెచ్చింది.

నవ్యసాహిత్య పరిషత్తు, అభ్యుదయ రచయితల సంఘం సభ్యులుగా 1930ల, 1940ల దశకాలలో శాస్త్రిగారు ఆయా ఉద్యమాల సమర్థక రచనలు చేయడమేగాక – నవ్యసాహిత్య పరిషత్పత్రిక 'ప్రతిభ' సంపాదకవర్గంలోనూ, పాటిబండ మాధవశర్మగారి సంపాదకత్వంలో వెలువడిన 'వీణ' సంపాదక మండలిలోను సభ్యులుగా ఉన్నారు. ఆనాటి తమ విద్యార్థులను రచనా వ్యాసంగానికి ప్రోత్సహించారు.

1950ల తరవాత కాలంలో అడపాదడపా పద్యఖండికలు, పాటలు, సకృత్తుగా కథలూ వ్రాసినా, పెద్ద కావ్యంగాని, విమర్శ గ్రంథంగాని వ్రాయలేదు.

1971లో శాస్త్రిగారి షష్టిపూర్తి సందర్భంగా దక్షారామ కావ్యమూ, ఇతర ఖండకృతులూ కలిపి ఒక సంపుటిగా ప్రచురించడమైంది.

1976లో – విశేష కృషితో, నన్నయ భట్టారకుని కవిత్వ వైశిష్ట్యాన్ని తెలిపే 'సారమతి నన్నయ' విమర్శ గ్రంథం ప్రచురించారు. ఇంతకుముందే కాళిదాసకవి కావ్యత్రయం గురించి కళాత్మక విమర్శగా 'కాళిదాస కళామందిరము' గ్రంథం ప్రచురించారు. అలనాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆ గ్రంథానికి ఉత్తమ విమర్శా పురస్కారం అందజేసింది.

1978లో శాస్త్రిగారి 'కీర్తితోరణం' కావ్యం వెలువడింది. కాకతీయ శౌర్యసంస్కృతుల్ని విశదం చేసే ఉత్తమ కావ్యంగా, శ్రీ కృష్ణశాస్త్రి వంటివారి ప్రశంసలు పొందింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ కావ్య పురస్కారం కూడా పొందింది.

హనుమచ్ఛాస్త్రిగారికి సంస్కృత సాహిత్యంపట్ల గల అభిమానానికి గుర్తుగా భాసమహాకవి 'ప్రతిమ', 'స్వప్నవాసవదత్త' నాటకాలను, (1950 దశకం) శూద్రక మహాకవి 'మృచ్ఛకటిక' నాటకాన్ని ('వసంతసేన'గా - 1960ల చివర) తెలుగు చేశారు.

శాస్త్రిగారి తొలి కథల సంపుటి 'విజయదశమి' 1950లో వెలువడగా, ఆయన వ్రాసిన మొత్తం 28 కథలతో 'మౌన సుందరి - ఇతర కథలు' పేరిట 2006లో సంపుటంగా విడుదలైంది.

తన గోదావరి జిల్లా జీవితం కేంద్రంగా ఆత్మచరిత్రాత్మకంగా వ్రాసిన 'గౌతమీ గాథలు' 1981లో గ్రంథరూపంగా వెలువడింది.

అలనాటి భారత ప్రభుత్వం సాంస్కృతిక శాఖ 'సీనియర్ ఫెలో షిప్' ఇచ్చి వ్రాయించిన గ్రంథం 'ఆరు యుగాల ఆంధ్రకవిత' - ప్రాచీన సాహిత్యంలో ఎంచిన కవుల కవిత్వ విశిష్టత తెలిపే విశ్లేష ణాత్మక గ్రంథం - అది.

శ్రీ శాస్త్రిగారి రేడియో పాటలు మూడు చిన్న పుస్తకాలుగా 1940 - 1960 మధ్య వెలువడ్డాయి *('పాటల మంజరి', 'తెనుగువీణ', 'మధువని')*.

ఆయన రేడియో నాటికలు ఇంకా పుస్తకంగా వెలువడలేదు.

కవిగా, గేయ రచయితగా, కథకుడిగా, విమర్శకుడిగా, ప్రశస్త వక్తగా శాస్త్రిగారు తన జీవితంలో అర్ధశతాబ్దికి పైగా ఉత్సాహంగా గడిపారు. స్నేహశీలి అనిపించుకున్నారు.

శ్రీ హనుమచ్ఛాస్త్రి 1911 సంవత్సరం ఆగస్టు నెల 29వ తేదీ (విరోధికృతు భాద్రపద శుద్ధ షష్ఠి) నాడు విశాఖ జిల్లా వీరవల్లి తాలూకా మాడుగుల సంస్థాన గ్రామంలో జన్మించారు. తండ్రి సూర్య నారాయణ, తల్లి లక్ష్మీనరసమ్మ.

ప్రాథమిక విద్యను తండ్రిగారు నడిపే పాఠశాలలో పూర్తిచేసు కుని, తూర్పు గోదావరి జిల్లా కోనసీమలోని పాలగుమ్మి గ్రామంలో శ్రీ మంథా నరసింహశాస్త్రిగారి వద్ద సంస్కృత కావ్య నాటకాలంకార గ్రంథాలు చదువుకున్నారు. 1928-31 నడుమ (అప్పటి) విశాఖ జిల్లా విజయనగరం మహారాజ సంస్కృత కళాశాలలోనూ, 1931 - 1932 సంవత్సరం పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలోనూ చదివి - *'ఉభయ భాషా ప్రవీణ(ఎ)'* బిరుద పట్టాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పొందారు.

'దేశబంధు' దువ్వూరి సుబ్బమ్మగారు రాజమండ్రిలో నిర్వహించే స్త్రీ విద్యాసదనంలో (1932-33 నడుమ) అధ్యాపకులుగా పని చేశారు.

1933లో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో వెంకట




ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డు పొందిన పద్యకావ్యం(1978)

రత్నమ్మతో వివాహం జరగడంతో 1934లో అక్కడే బోర్డు నేషనల్ హైస్కూలులో సంస్కృతాధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు.

రామచంద్రపురంలో డాక్టర్ తోలేటి కనకరాజు, ముప్పిడి భాస్కర రామారావు, జమ్మి నరసింహారావు, నారాయణస్వామి, దేవులపల్లి పద్మనాభశాస్త్రి ప్రభృతులతో రంగస్థల నాటకాలలో వేషధారణ చేశారు.

అపూర్వమనదగిన ఆంధ్ర అభ్యుదయోత్సవాలు, వసంతోత్స వాలు నిర్వహించి, నాటి ప్రసిద్ధ కవిపండితుల్ని రావించి ఉపన్యా సాలు ఏర్పాటు చేశారు.

1964లో కావలి కళాశాల డైరెక్టర్ శ్రీ డి. రామచంద్రారెడ్డిగారి ఆహ్వానం పురస్కరించుకుని 'జవహర్ భారతి' కళాశాలలో ఆంధ్రో పన్యాసకులుగా 1974 వరకు పనిచేశారు. ఆ తరువాత కళాశాల కమిటీ కోరికపై మరికొంతకాలం నెల్లూరు జిల్లా కావలిలో ఉన్నారు.

1987 నవంబరు 14వ తేదీ (ప్రభవ కార్తిక బహుళ అష్టమి) నాడు వరంగల్‌లోని తన రెండవ కుమారుని యింట మరణించారు.

✪

# కల - నిజమయింది

అనగనగా ఒక మంచి కథ...

"వచ్చింది, వచ్చింది. చిరకాల వాంఛితం" అంటూ రామ్మూర్తి పటాక్షేపంగా నా చదువుల గదిలో ప్రవేశించాడు.

ఉలికిపడి చూశాను. గాంధీ టోపి, వెయిస్ట్ కోటూ, ఖద్దరు సంచీ – ఎదుట పేము కుర్చీలో కూర్చున్నాడు.

"భాయీ, ఇప్పుడు రావడమేమిటి? మాకు ఏనాడో వచ్చింది. మా హృదయాలు ఏనాడో చూచాయి, భావాన్ని ఏనాటినుంచో అనుభవిస్తున్నాము. ఇప్పుడు వచ్చినవి జండాలూ, తగాదాలూను" అన్నాను కొంటెగా.

అతనికి చిరాకెత్తుకు వచ్చింది.

"ఔను – కథల్లో, కలల్లో తేలిపోయే మీకు రానిదేమిటి? లోకజ్ఞానం తప్ప – అట్టే నాన్చక నడు హైదరాబాదు. విశాలాంధ్ర రాజధానీ నగరంలో మహోత్సవం కళ్ళారా చూద్దువుగాని–" అన్నాడు.

నాకు నవ్వొచ్చింది. సత్యాగ్రహిలో సత్యం పోయినా ఆగ్రహం మిగిలింది.

"భేషయిన మాట – సరిగ్గా లోకజ్ఞానం అంతమయిన చోటే మహాకవి పుడతాడు. లోకధూళికి దూరంగా ఉండడమే కవికి తపఃఫలమని నువ్వెరగవు. పద...శిలాఫలకంలా హుసేన్ సాగరంలో పడి కావలసినన్ని అలలు రేగగొట్టు – నే నిక్కడ నా భావ నయనా లతో చూచి ఆనందిస్తాను" అన్నాను ఎగతాళిగా.

రామ్మూర్తి నవ్వుతూ అన్నాడు –

"ఉహూఁ – అయితే మా కన్న ముందే ఖత్తు కలిపేశావన్న మాట – వారితో – ఇంకా చెప్పవు?"

"మాకు కలపడమేగాని తీసివేయడం చేతకాదు. హృదయంతో వెడతాం. హృదయాలు స్వాగతమిస్తాయి. మీరు హోరుతో వెడతారు. ఊరు విరగబడుతుంది. అంతే – 'నా తెలంగాణ కోటిరత్నాల వీణ' అన్నమాట ఇప్పటికీ తియ్యగా నాకు జ్ఞాపకం వస్తూంటుంది. ఆ మాట నేనే అన్నంత స్వత్వం దానిమీద నాకు. ఇదీ మా తత్వం – నువ్వీ ముక్క భర్జించుకోడానికి ఏళ్ళు పడుతుంది"

రామ్మూర్తి తేలిగ్గా చప్పరించేసి, "లాభంలేదు. కవిత్వంలో పడిపోయావు. అసలు సంగతి వదిలేశావు" అన్నాడు విసుగ్గా.

"అదో పెద్ద కథ – ఈ ఉత్సవ సమయాన కమ్మని పూల వాసనలా జ్ఞాపకం వస్తోంది – చెప్పమంటావా?"

**ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి**

**2**

1951లోనో 52లోనో అనుకుంటాను. టెలిగ్రాం వచ్చింది.

"తక్షణం బయలుదేరవలసింది. ఉపన్యాసం
సికింద్రాబాదులో – డి.కె."

ముగ్ధుణ్ణయాను.

ఆలోచించని అనుకోని వార్త. తియ్యగా గుండెల్లో సలిపింది. అక్కడ కొత్తగా వికసించే సాహిత్యోద్యమాలు – మధురంగా మౌలికంగా చురుగ్గా వినవచ్చే యువ కంఠాలు – ఎన్నడూ చూడని నా వాళ్ళ యాస తెలుగు ప్రియాలాపాలు – వ్యక్తావ్యక్తంగా వినిపిస్తు న్నాయి. సన్నిహిత బంధువుల యింట్లో పెండ్లికి పిలిచారు. అయితే యేం, ఇటు సాహిత్య బంధం ఎక్కువై పోయింది. పెండ్లికి రాలేనని రాసి, రైలుకు వెళ్ళాను. బండి వచ్చి స్టేషన్‌లో ఉంది.

తొందరగా హైదరాబాద్‌కో టికెట్టు యిమ్మన్నాను.

ఆయన టికెట్టు తీసి, "నాంపల్లిలో దిగండి" అన్నాడు.

"కాదు, హైదరాబాద్" అన్నాను.

ఆయన నవ్వి, "నాంపల్లి తప్పదు" అని టికెట్టు ముందు పడ వేశాడు.

'వాడీ'లో కూర్చున్నాను. తోచటంలేదు. ఎదటి బెంచి మీద మూలగా ఒక శ్రీమతి ఇద్దరు చిన్న పిల్లలతో కూర్చుంది. ఎవరు ఎక్కడకు వెడతారో తెలియదు గదా! నేను వెళ్ళినంత దూరం సహయాత్రికులుగా వచ్చేవారెవరైనా దొరికితే ఎంత బాగుండునను కున్నాను. నవ్వొచ్చింది. కోరింది కోరినట్టు జరిగితే ఇక మానవ జీవితం ఏమిటి? రైలెక్కిన ప్రతి నోరూ గుక్కతిరక్కుండా మాట్లాడుతూ ఉంటే ఈ మౌనవ్రతంతో ఎంత దూరయాత్ర భగవాన్! అను కున్నాను.

హఠాత్తుగా ఒక తల కిటికీలో దూరి నా వీపు మీదుగా అంది.

"ఎంత వరకూ సార్?"

"చాలా దూరం లెండి"

"రైలు ఆగిపోయిన చోట దిగుతారా?"

నవ్వి వెనక్కి తిరిగి అన్నాను.

"మీరూ అక్కడికే అనుకుంటాను. చప్పున లోపలికి రండి. బండి కదులుతోంది"

"క్షమించండి. నేను కాదు. మా వదిన హైదరాబాదులో దిగు తుంది. పిల్లలతో ఒకర్తె వెళ్ళవలసి వచ్చింది. కాస్త మీరు..."

"....హనుమచ్ఛాస్త్రి కవి ; సిసలైన కవి అంటే చాలు.
మహాకవి, కవిశేఖర, కవిభూషణ లాంటివి ఏవో తగిలించనక్కరలేదు.
కవి అంటేనే గొప్ప బిరుదు !
అసలైన కవిత్వం నాకు కంఠస్థంగా వచ్చేస్తుంది.
ఇంద్రగంటి పద్యాలు నాకు కంఠస్థాలు-అంటే అతడే నమ్మలేదు !"

— కృష్ణశాస్త్రి

అంటూం డగా బండి నడిచింది. మాటాడిన వాడు సరిగ్గా నా వయసు వాడు. ఎదుటి బల్లవైపు చూశాను. నాకూ ఆమె వదినలాగే కనపడ్డది. రామాయణం బతికినంత వరకూ వదిన అనే మధురమూర్తి పూజా పీఠం మీద పువ్వులతో కనబడుతుంది గదా.

బల్ల మీద శ్రీమతి తల ఎత్తకుండా ఏదో ఆలోచిస్తోంది. ఎవరో ఇచ్చిన చనువుతో మెల్లగా అన్నాను.

"హైదరాబాదు వెళతారా?"

తల ఎత్తింది. అచ్చంగా పంచవటిలో సీత. కొంచెం బెంగగా – కొంత ఉల్లాసంగా ఉంది ముఖం. విశాలాంధ్ర లాంటి చక్కని కళ్ళెత్తి నెమ్మదిగా అంది.

"ఔనండి ఖైరతాబాద్‌లో దిగాలి"

"అయితే హైద్రాబాదు వెళ్ళరన్నమాట" అన్నాను.

సాయంకాలపు తెల్ల చంద్రకాంతపు పువ్వులా కొంచెం నవ్వి అంది.

"అయితే మీకు కొత్తన్నమాట"

ఏదో అజ్ఞానపు నీలి నీడ నాతో ఆటలాడుతున్నట్టనిపించింది. మనసుకు పట్టుకున్న మగతనపు అహంకారం కొంచెం కొంచెం విడుతున్నది.

"నేను హైద్రాబాదు" అన్నాను.

పెదవులు కదపకుండా కళ్ళతో నవ్వింది. ఆ కళ్ళ వెలుగు ముందు కూర్చుని దురభిమానం లేకుండా ఎంతైనా నేర్చుకోవచ్చునని పించింది.

**3**

నన్నని తెల్లవారుజాము చలిలో 'వరంగల్లా' అని వినిపించింది. ఆమె అట్లాగే కూర్చుంది నిశ్చలంగా వెలిగే దీపంలా. చర చర ప్లాట్‌ఫారం మీదకు నడిచాను. ప్రపంచం మారిపోయింది. నా లోకంలో నిద్రపోతే కొత్త లోకంలో మేలుకున్నట్లయింది. యాస తెలుగు. వింత కంఠాలు. జవాబు అర్థంకాని ప్రశ్నించడం, వట్టి నిష్కామకర్మలా కనపడింది. పదార్థంతో సంబంధం లేకుండా సీసా మీద అంటించిన లేబిల్‌లా యెదుటి బల్లచెక్క మీద తెలుపు మీద నలుపులో 'వరంగల్లు' స్పష్టంగా కనబడుతోంది. ఓహో, ఒకనాడు విమత వాహినులకు ఎదురొడ్డి అవిచ్ఛిన్నంగా ఆంధ్ర పతాక ఎగుర వేసిన కాకతీయ ప్రభువు గడ్డమీద నిలుచున్నానా? అని తోచి ఒడలు గరి పొడిచింది. చుట్టూ చూశాను. పైకి చూశాను. శిథిల వప్ర శిఖరమో – జీర్ణ సౌధాగ్రమో కనిపిస్తుందని.

అంతా వట్టి చీకటి "దూరా దాకర్ణ్య విశ్వవిస్మృమరమహాసో వీర రుద్రస్య జైత్ర ప్రస్థానారంభ భేరీ" జ్ఞాపకం వచ్చింది. కీచురాళ్ల రొదలు తప్ప యేమీ వినిపించలేదు. 'ఓరుగల్లున రాజవీర లాంఛన ముగా పలు శస్త్రశాలలు నిలుపునాడు' – చెవుల్లో మార్మోగుతోంది.

*'శ్రీ కైవల్య పదంబు జేరుటకునై చింతించెదన్'* అంటూ తెలుగుల పుణ్యపేటి పోతన్నగారు జ్ఞాపకం వచ్చారు.

'పిచ్చివాడా, త్రోవ తెలియని భూతకాలపు చీకట్లలోకి నడిచి ఏం లాభం' అన్నట్టు రైలు కూసింది. చట్టున ఒక కానీ వేపపుల్లను కొనుక్కుని రైలెక్కాను. గుప్పిట్లోని కానులు నాలుగు చూసి తెల్లబోయాను. అణాకి ఎన్ని కాసులని! సీతాదేవి కనిపెట్టింది.

"మిమ్మల్ని చూడగానే వాడికి తెలిసి పోయింది. కనుకనే పైస తక్కువిచ్చాడు" అంది అవలీలగా.

లెక్క తెలిసినందుకు సంతోషించాను. సికిందరాబాదులో తన్ను స్వీకరింపవచ్చిన రామచంద్రుడి చేత మా సీతాదేవి ఇడ్డెన్లు తెప్పించి తినమని బలవంతం చేసింది. సౌమిత్రి ఆ కళ్ళ చురుకుకు భయపడి తినివేశాడు. కృతజ్ఞతాపూర్వకంగా చిరునవ్వు నవ్వి, జానకీదేవి ఖైరతాబాద్‌లో దిగిపోయింది.

**4**

నాంపల్లిలో దిగాను. హైదరాబాదు వెతుక్కుంటూ – అంతా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*